విలేకరులు కావలెను
TV6 NATINAL NEWS CHANNEL
కదిలించే వార్త తెలుగు దినపత్రికకు
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:
99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
# కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 161 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 02 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.

## తిరుపతిలోని హొటళ్లకు బాంబు బెదిరింపులు

కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హొటళ్లకు బెదిరింపులు

రంగంలోకి దిగిన బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు

ఇటీవలే కలెక్టరేట్, టీటీడీకి కూడా

ఇలాంటి బెదిరింపులే వచ్చిన వైనం



తిరుపతి : ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హొటళ్లను మిగతా..2లో

## దిత్వా తుఫాన్ ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

దిత్వా తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని

రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు తెలిపారు.

తుఫాను దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




విశాఖపట్నం, డిసెంబరు1 : దిత్వా తుఫాన్ బలహీనపడి.. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు తెలిపారు. తుఫాను మరింతగా బలహనపడి వాయుగుండంగా మారుతోందని వెల్లడించారు. ఇది ప్రస్తుతం నైరుతీ, పశ్చిమ మధ్య బంగాళాఖాతాలను ఆనుకుని కొనసాగుతోందని వివరించారు. మిగతా..2లో

## మేమిద్దం ఒకేలా ఆలోచిస్తాం




➢ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలని ప్రజలను కోరితే అంతా కలిసి అనూహ్యమైన మద్దతు ఇచ్చారని

➢ 18 నెలల్లో ఒక్క పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లను ఖర్చు పెట్టాం.

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను ఒకేలా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఏలూరు జిల్లా లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన మిత్రుడు పవన్ కల్యాణ్ చెప్పినట్లు రాబోయే 15 ఏళ్లు కూడా కూటమి అధికారంలో ఉండాలనేది తన ఆకాంక్ష అని తెలిపారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలని ప్రజలను కోరితే అంతా కలిసి అనూహ్యమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. 164 సీట్లలో కూటమి అభ్యర్థులను

# సూపర్ 6 హామీలు అసాధ్యమన్నారు
# కానీ సూపర్ సక్సెస్ చేశాం

ఏలూరు జిల్లా నల్లమాడు ప్రజావేదికలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదు ఒక మార్పు రావాలని వెల్లడి

18 నెలల్లో పింఛన్ల కోసమే రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదని




అమరావతి : గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదు ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను నగదును అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామని అన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఆ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం

## వందేమాతరం పై పార్లమెంట్ లో చర్చ..




ప్రతిపక్ష పార్టీలతో ఏకాభిప్రాయం సాధించడానికి, సభ సజావుగా సాగేలా చూసేందుకు ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వారం పార్లమెంటు ప్రత్యేక చర్చను నిర్వహించనుంది.

నేడు (డిసెంబర్ 1న) పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈరోజు ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమావేశాలకు, ఎన్నికలు జరగనున్న అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ అంశంపై ప్రతిపక్ష నాయకులు తరచుగా అంతరాయం కలిగించారు. గందరగోళం కారణంగా, లోక్‌సభ రోజంతా స్తంభించిపోయింది.

## సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి పని చేస్తున్నామన్న ఉప ముఖ్యమంత్రి




➢ మీడియా ఒత్తిడి కారణంగానే బ్రేక్ ఫాస్ట్ చర్చ జరిగిందని వెల్లడి

➢ కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూప్‌లు అంటూ ఏవీ లేవని స్పష్టీకరణ

ఢిల్లీ : ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో బ్రేక్‌ఫాస్ట్ చర్చలకు ఎందుకు కూర్చున్నామనే విషయాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి

## మోదీ వ్యాఖ్యలపై వ్యాఖ్యానించేందుకు రాహుల్ గాంధీ నిరాకరణ, స్పందించిన ప్రియాంక

- పార్లమెంటులో డ్రామాలు వద్దన్న ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రజా సమస్యలపై చర్చ లేనప్పుడు పార్లమెంటు ఎందుకని ప్రియాంక ప్రశ్న
- చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్



ఢిల్లీ : పార్లమెంటులో డ్రామాలొద్దన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలపై స్పందించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించగా, ఆయన సోదరి, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర చట్ట సవరణ (ఎస్ఐఆర్), ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఇవి ప్రజాప్రయోజన అంశాలని ఆమె అన్నారు. ఈ అంశాలపై పార్లమెంటులో చర్చిద్దామని, వీటిపై చర్చ లేనప్పుడు ఇక పార్లమెంట్ దేనికని ఆమె ప్రశ్నించారు. ప్రజా సంబంధ అంశాలపై సభలో మాట్లాడటం లేదా లేవనెత్తడం డ్రామా అని అనడం సరికాదని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని ఆమె అభివర్ణించారు. కాగా, ఈరోజు శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి 19వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయి.

## మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని
# షేక్ హసీనాకు జైలు శిక్ష

- భూ కేటాయింపుల కుంభకోణంలో షేక్ హసీనాకు ఐదేళ్ల జైలు శిక్ష
- ఆమె సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, మేనకోడలికి రెండేళ్ల శిక్ష
- ఇదే కేసులో మరో 14 మందికి ఐదేళ్ల చొప్పున జైలు విధించిన కోర్టు
- ఇవన్నీ రాజకీయ ప్రేరేపిత కేసులని ఖండించిన హసీనా కుటుంబం




ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు-4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు.

## మేడారం ఆలయ అభివృద్ధి పనులపై
# సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

▶▶ మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

▶▶ ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.




హైదరాబాద్ , డిసెంబరు1: మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని

## ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? ..

రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్




- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక బతుకులు భారమైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఇంది నిదర్శనమని చెప్పారు.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఖమ్మం కౌలు రైతు బానోతు మిగతా..2లో

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను
# గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదు

వనపర్తి, నారాయణపేట్ జిల్లాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం




హైదరాబాద్ : బీసీలు ఎంతమంది ఉన్నారో వందేళ్లుగా లెక్కలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సామాజిక కుల సర్వే చేసి అన్ని కులాల లెక్కలు తీసుకున్నామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని వివర్శించారు. ఓవైపు కేసీఆర్ చేసిన అప్పులు తీరుస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించవద్దని సూచించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదని చెప్పారు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని, ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపిస్తేనే గ్రామం బాగు పడుతుందని సూచించారు.

## మొదటి పేజి తరువాయి

# తిరుపతిలోని హెూటళ్లకు బాంబు బెదిరింపులు

లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హెూటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హెూటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హెూటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హెూటళ్లకు చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హెూటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

# దిత్వా తుఫాన్ ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

ఈ వాయుగుండం చైన్నై తీరానికి దగ్గరగా.. ఉత్తర దిశగా పయనిస్తోందని తెలిపారు. తుఫాను గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో కదులుతోందని చెప్పుకొచ్చారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. అలాగే ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. దిత్వా తుఫాను ప్రభావం దృష్ట్యా ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు దిశానిర్దేశం చేశారు.

### విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉంది: మంత్రి గొట్టిపాటి రవికుమార్

దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత జిల్లాల్లో విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(సోమవారం)ప్రకాశం జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.

# సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి పని చేస్తున్నామన్న ఉప ముఖ్యమంత్రి

డీ.కే. శివకుమార్ వివరించారు. మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. "మరి మీరు సిద్ధరామయ్యను ఎప్పుడు బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానిస్తున్నారు?" అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, అది తమ ఇద్దరికి సంబంధించిన విషయమని డీ.కే. శివకుమార్ స్పష్టం చేశారు. అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు ఆహ్వానించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీ.కే. శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీ.కే. శివకుమార్ ఈరోజు స్పందించారు. సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో లేదా ప్రభుత్వంలో సిద్ధరామయ్య గ్రూప్ లేదా డీ.కే. శివకుమార్ గ్రూప్ అంటూ ఏమీ లేవని స్పష్టం చేశారు. మీడియా మాత్రం కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో గ్రూప్‌లు ఉన్నట్లు ప్రచారం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ఒత్తిడి వల్లే తాము ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ చర్చలు జరిపామని తెలిపారు. "సిద్ధరామయ్య గ్రూప్, డీ.కే. శివకుమార్ గ్రూప్, మరో గ్రూప్ అంటూ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన బ్రేక్‌ఫాస్ట్ చర్చల్లో పార్టీ గురించి మాట్లాడుకున్నాం. దీని గురించి మీడియా ఆలోచించకపోవడం మంచిది" అని డీ.కే. శివకుమార్ అన్నారు.

# మేడారం ఆలయ అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష

జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ (ఏసీసీ) ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అటు, అల్లర్ల సందర్భంగా మానవత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చి వందలాది మరణాలకు కారణమయ్యారన్న కేసులో ఆమెకు మరణశిక్ష విధించడం తెలిసిందే. తాజా తీర్పుపై షేక్ హసీనా కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. తమపై మోపిన అవినీతి ఆరోపణలన్నీ నిరాధారమైనవని, రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ఓ ప్రకటనలో ఖండించారు. "మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏసీసీని నియంత్రిస్తోంది. పక్షపాత సాక్ష్యాలతో మమ్మల్ని ఇరికించాలని చూస్తున్నారు. కనీసం మా వాదన వినిపించే అవకాశం కూడా ఇవ్వలేదు" అని వారు ఆరోపించారు. హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ కూడా ఈ కేసులను రాజకీయ కక్ష సాధింపు చర్యలుగా అభివర్ణించింది.

# మేమిద్దం ఒకేలా ఆలోచిస్తాం: సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

గెలిపించి తమ బాధ్యతను పెంచారన్నారు. "సూపర్ సిక్స్ ను కొందరు ఎగతాళి చేశారు. కానీ ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపాం. 18 నెలల్లో ఒక్క పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లను ఖర్చు పెట్టాం. దేశంలో ఎవరూ ఈ స్థాయిలో సంక్షేమం ఇవ్వడం లేదు. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, యూపీ, గుజరాత్ ఈ స్థాయిలో సంక్షేమం చేయటం లేదు. ఏడాదికి రూ.33 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. 1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నాం. ప్రతీ నెలా 63 లక్షల పైచిలుకు మందికి వివిధ కేటగిరీల్లో పెన్షన్లు ఇస్తున్నాం. పెన్షన్లలో 59 శాతం మహిళలకే ఇస్తున్నాం. అసలు పెన్షన్లు ప్రారంభించిందే ఎన్టీఆర్. దానిని పెంచింది కూడా మా ప్రభుత్వమే." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సుస్థిర సేద్యానికి 'జీఈ' వంగడాలు

వాతావరణ మార్పుల వల్ల భూతాపం కట్టుతప్పుతోంది. అతివృష్టి, అనావృష్టి, భూసార క్షయం పెరిగిపోతున్నాయి. ఫలసాయాలూ తగ్గిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కువమందికి ప్రధాన ఆహారమైన వరి కూడా ఈ సమస్యను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పర్యావరణ విపరిణామాలను తట్టుకునేలా సవరించిన జన్యువులతో రెండు కొత్త వరి రకాలను భారత్ ఇటీవల విడుదల చేయడం విశేషం! ప్రపంచ జనాభాలో సగంమందికి ప్రధాన ఆహార ధాన్యం వరి. వర్ధమాన దేశాల్లో వందల కోట్ల మందికి ఆహార భద్రత, ఆదాయాలు, మనుగడ వరితోనే ముడివడి ఉన్నాయి. ఈ క్రమంలో పర్యావరణ మార్పులను నిభాయించే రెండు వరి రకాలను భారత్ ఇటీవల అభివృద్ధి చేసింది. అవి- డీఆర్‌ఆర్ ధన్ 100 (కమల), పూసా డీఎస్టీ రైస్ 1. వీటిలో మొదటిదాన్ని హైదరాబాద్‌లోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అనుబంధ అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ రూపొందించింది. పూసా డీఎస్టీ రైస్ 1ని దిల్లీలోని ఐసీఏఆర్ అభివృద్ధి చేసింది. ఈ అద్భుత శాస్త్రీయ పురోగతి రాబోయే రోజుల్లో సుస్థిర వ్యవసాయానికి, ఆహార భద్రతకు భరోసా ఇస్తుంది.

జీఎం నుంచి జీఈకి

పాత వరి రకాల జన్యువులకు సవరణలు చేసి రూపొందించిన ఈ రెండు వంగడాలు అనావృష్టిని తట్టుకుంటాయి. తక్కువ నీటిని వినియోగించుకుంటూ త్వరగా కోతకొస్తాయి. డీఆర్‌ఆర్ వంగడాన్ని సాంబ మసూరి జన్యువులకు సవరణ చేసి రూపొందించినా, మసూరికన్నా 20 రోజుల ముందే చేతికొచ్చి, 19శాతం ఎక్కువ దిగుబడి ఇస్తుంది. పూసా డీఎస్టీ రకం చవుడు, క్షార భూముల్లోనూ పెరగడమే కాదు, 10 నుంచి 30శాతం ఎక్కువ ఫలసాయం అందిస్తుంది. అందుబాటులో ఉన్న నీటిలో 80శాతం వ్యవసాయానికే వినియోగమయ్యే ఇండియాలో ఈ రెండు వంగడాలు పరిమితంగా నీటిని వాడుకుంటూ 750 కోట్ల క్యూబిక్ మీటర్ల సాగునీటిని ఆదా చేయగలవు. ఈ అపూర్వ వంగడాలకు మూలాధారమైన సాంకేతికత.. జన్యు సవరణ (జీఈ). అది జన్యు మార్పిడి (జీఎం)కి భిన్నమైంది. రైతులు, శాస్త్రజ్ఞులు దశాబ్దాలుగా మంచి లక్షణాలున్న పంటలను ఒకదానితో ఒకటి కలిపి మెరుగైన పంటలను సృష్టిస్తూ వచ్చారు. ఈ ప్రక్రియకు 10 నుంచి 15 ఏళ్లు పడుతుంది. తరవాత జీఎం పంటలొచ్చాయి. వీటి భద్రతపై అనుమానాలూ, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. జీఎంకన్నా జీఈ ఎంతో మెరుగైనది. జీఎంలో రెండు పంటల మధ్య జన్యువులను మార్పిడి చేస్తే జీఈలో ఒకే పంట జన్యువులను సవరించి మెరుగుపరుస్తారు.

# సూపర్ 6 హామీలు అసాధ్యమన్నారు - కానీ సూపర్ సక్సెస్ చేశాం

## మొదటి పేజి తరువాయి




స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది అని కొనియాడారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించామని అలానే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే అవి అసాధ్యమన్నారని కానీ ఇవాళ సూపర్ సిక్స్?ని సూపర్ సక్సెస్ చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదని తెలిపారు. 5 ఏళ్లలో లక్షా 65 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నామని, ఆ పింఛన్లలో 59 శాతం మహిళలకే అందిస్తున్నామని వివరించారు. ఒకప్పుడు ఒక నెల తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు కానీ ఇప్పుడు 2, 3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించామని అన్నారు. అలానే ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే ఒక సుందర రాజధాని: అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి 2028 నాటికి మొదటి దశ పనులు పూర్తవుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రపంచంలోనే ఒక సుందర రాజధాని తయారవుతుందని వెల్లడించారు. రోడ్ల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. ఒకసారి మరమ్మతులు చేసినా వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని జనవరి లోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నానని అన్నారు. రైతులు బాగుండాలి, వారి జీవితాల్లో వెలుగు రావాలని సీఎం ఆకాంక్షించారు. రైతుల ఆదాయం పెంచేందుకు పంచసూత్రాలు అమలు చేస్తున్నామని సమీకృత వ్యవసాయ విధానంతో ఆరోగ్యం, ఆదాయం మెరుగవుతాయని వెల్లడించారు. కొల్లేరు సరస్సు సమస్యకు పరిష్కారం: డ్రోన్ల ద్వారా పంటలకు మందుల పిచికారి చేయవచ్చని, అలానే పంటలకు ఆశించిన తెగుళ్లను గుర్తించవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తామని, రాయితీలు ఇస్తామని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చామని అలానే దాన్ని చేసి చూపుతున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్‌మేళాలు పెడుతున్నామని వివరించారు. జిల్లాలో పరిశ్రమలు రావాలి కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలని సీఎం తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కొల్లేరు సరస్సు సమస్యకు పరిష్కారం చూపుతామని అలానే 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదు

## మొదటి పేజి తరువాయి

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో మాట్లాడారు. పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు : పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేశారని, ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నాయకుడు కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావొస్తుందని రేవంత్ గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని వెల్లడించారు. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం : ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని అన్నారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంపై కేసులు వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చామని, పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా, ఇక్కడి నేలకు నీళ్లు అందలేదని, మాయగాళ్ల మాటలు విని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని సూచించారు. ఎంత డబ్బు ఖర్చయినా సరే మక్తల్- నారాయణపేట ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ చేశారు. ఐఐటీ మంజూరు : ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌ను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నామని సీఎం తెలిపారు. వలసలు పోవటం వల్ల పాలమూరు జిల్లా బిడ్డలు విద్యకు దూరమయ్యారని అన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశామని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఐఐటీ మంజూరు చేసుకున్నామని, పాలమూరు యూనివర్సిటీకి అడిగిన కోర్సులన్నీ మంజూరు చేశామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ : ఒకప్పుడు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నీ ఛార్జీలకు ఇబ్బంది పడేవారని అన్నారు. ఛార్జీ డబ్బుల కోసం భర్త మీద, పిల్లల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉండేదని, మహిళలు ఉచితంగా బస్సుల్లో తిరుగుతుంటే కొందరు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. మహిళలు బస్సుల్లో ఉచితంగా తిరగటమే కాదు బస్సులకు యజమానులు అయ్యారని అన్నారు. పొదుపు సంఘాల మహిళలు పెట్రోలు బంక్‌లకు యజమానులు అయ్యారని, ధనవంతులు తిన్నట్టే పేదలు కూడా సన్నబియ్యం తినాలని భావించామని చెప్పారు. హైటెక్ సిటీలో 150 క్యాంటీన్లను మహిళా సంఘాలకు కేటాయించామని, పేదలందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, 35 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ



వర్గీకరణ సమస్య పరిష్కారమైందమని వివరించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : నారాయణపేట, వనపర్తి జిల్లాల పర్యటనలో భాగంగా ముందుగా మక్తల్‌లో రూ.200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మక్తల్ - నారాయణపేట మధ్య 4 లైన్ల రోడ్డు నిర్మాణానికి, మక్తల్‌లో క్రీడాభవనం, ఇతర అభివృద్ధి పనులకు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లాలో రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు, జూరాల దిగువన రూ.121.92 కోట్లతో హైలెవెల్ వంతెన నిర్మాణానికి, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? ..

## మొదటి పేజి తరువాయి

వీరన్న ఆత్మహత్యే నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. వీరన్న బలవన్మరణం అత్యంత బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఇంది నిదర్శనమని చెప్పారు. వీరన్నది ఆత్మహత్య కాదని, ప్రభుత్వం చేసిన హత్య అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక బతుకులు భారమైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు. కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని బాండ్లు రాసిచ్చారని, అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేయడం దుర్మార్గమని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ.15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ



ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి ఎవరూ అధైర్యపడకండి' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

### వందేమాతరం పై పార్లమెంట్ లో చర్చ..

సమావేశానికి ముందు, ప్రధాని మోదీ ప్రతిపక్ష నాయకులను సహకరించాలని, ఉభయ సభలు సజావుగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీలతో ఏకాభిప్రాయం సాధించడానికి, సభ సజావుగా సాగేలా చూసేందుకు ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి 36 రాజకీయ పార్టీల నుంచి 50 మంది నాయకులు హాజరయ్యారు. శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వారం పార్లమెంటు ప్రత్యేక చర్చను నిర్వహించనుంది. ఈ చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా మాట్లాడే అవకాశం ఉంది. ఈ వారం గురువారం లేదా శుక్రవారం లోక్‌సభలో 10 గంటల సమయంతో ఈ చర్చ జరుగుతుంది. స్వాతంత్ర్య పోరాటంలోని ఈ స్ఫూర్తిదాయక గీతం చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఈ ప్రత్యేక చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారు. నవంబర్ 30న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో, లోక్‌సభ, రాజ్యసభ వ్యాపార సలహా కమిటీల సమావేశాలలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజ్యసభలో కూడా పాలక పార్టీల సభ్యులు దీని కోసం గట్టిగా వాదించారు. ప్రభుత్వం అన్ని పార్టీలను పాల్గొనమని ఆహ్వానించింది, దీనిని జాతీయ ఐక్యతకు చిహ్నంగా పేర్కొంది. వందేమాతరం ను 1950 లో భారత గణతంత్రం జాతీయ గీతంగా స్వీకరించారు. దీనిని 1870 లలో బంకిం చంద్ర ఛటర్జీ సంస్కృతీకరించిన బెంగాలీలో రాశారు. ఈ గీతం 1882 లో మొదట ప్రచురితమైన బంకిం చంద్ర ఛటర్జీ బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగం. ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది.

# ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు- చట్టసభల్లో డ్రామాలొద్దు

పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని మోదీ- రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి నిర్మాణాత్మక చర్చ జరపాలని వెల్లడి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. భేదాభిప్రాయాలన్నీ పక్కన పెట్టి పార్లమెంటు శీతాకాల సమావేశాలను విజయవంతం చేయాలని విపక్ష పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఉపయోగపడే బలమైన విధానాలు, చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు దేశ ప్రజలను ఉద్దేశించి ఈమేరకు ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరహాలో ఈ సెషన్ వృధా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు. నాటకాలు ఆడే అవకాశం సదా ఉంటుందని, ఎవరికైనా డ్రామాలు వేయాలని ఉంటే వేయొచ్చని మోదీ వ్యాఖ్యానించారు. కానీ పార్లమెంటులో ఆడాల్సింది డ్రామా కాదని, ఇది డెలివరీ జరగాల్సిన చోటు అని పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఓడిపోయామనే బాధలో కొన్ని పార్టీలు ఇప్పటికే చాలా విమర్శలు చేశాయని, పార్లమెంటు సెషన్‌లో వాళ్ల నినాదాలకు కాకుండా విధాన రూపకల్పనకే ప్రాధాన్యత ఉంటుందని మోదీ తేల్చి చెప్పారు.

### ఓటమిపై ఫ్రస్ట్రేషన్‌ను, గెలుపుపై అహంభావాన్ని ప్రదర్శించొద్దు

'దేశ ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకర చర్చకు తావు ఇచ్చేలా వ్యవహరించాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాను. రాజకీయాల్లో నెగెటివిటీ పనిచేసే అవకాశాలు ఉంటాయి. కానీ అంతిమంగా దేశ నిర్మాణం కోసం పాజిటివ్ థింకింగ్ అవసరం. నెగెటివిటీని పక్కన పెట్టి, దేశ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలి. సరైన, సముచితమైన, సందర్భోచిత అంశాలనే పార్లమెంటు సెషన్‌లో విపక్షాలు ప్రస్తావించాలి. బిహార్ ఎన్నికల్లో ఓటమితో అలుముకున్న ఫ్రస్ట్రేషన్‌ను బయటపెట్టే యుద్ధ భూమిగానో, గెలుపుతో ఏర్పడిన అహంభావాన్ని ప్రదర్శించే వేదికగానో పార్లమెంటును మార్చొద్దు. బిహార్ ఎన్నికలు జరిగి చాలా రోజులైనా, కొన్ని పార్టీలు ఇంకా ఆ ఎఫెక్ట్ నుంచి బయటికి వచ్చినట్టు కనిపించడం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.



### 'రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి'

'భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో అధికార, విపక్షాలు కీలక పాత్ర పోషించాలి. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు అందరూ రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి. వికసిత భారత్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొత్త ఎత్తులను చూస్తోంది. వికసిత భారత్ సాకారానికి విపక్షాలు చేయూత ఇవ్వాలి. జాతీయ స్థాయి అంశాలు, చట్టసభల ప్రధాన వ్యవహారాలు, ఆర్థిక విధానాల రూపకల్పనపై జరిగే చర్చల్లో భాగం కావాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### పార్లమెంటులో అంశాలను లేవనెత్తడం డ్రామా కాదు : ప్రియాంకాగాంధీ

డ్రామాలొద్దు, డెలివరీ కావాలంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. పార్లమెంటులో వివిధ రకాల అంశాలను విపక్షాలు లేవనెత్తడం, వాటిపై చర్చలు జరపడం డ్రామా కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో ఒక భాగమన్నారు. ప్రజలకు అవసరమైన, ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించకపోవడమే ఒక డ్రామా అని ప్రియాంక కామెంట్ చేశారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), తీవ్ర వాయు కాలుష్యం వంటి వాటిపై పార్లమెంటులో తప్పకుండా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇవన్నీ అత్యవసరంగా పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలని పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం (డిసెంబరు 1) నుంచి డిసెంబరు 19 వరకు జరుగుతాయి. సోమవారం రోజు ఎస్ఐఆర్ అంశాన్ని రాజ్యసభ, లోక్‌సభల్లో లేవనెత్తాలని విపక్ష ఇండియా కూటమి నిర్ణయించింది. దీనిపై చర్చకు పట్టుపట్టాలని తీర్మానించుకున్నాయి.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..




అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో 1వతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. 1వతేదీ పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి సునీత, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్, డిప్యూటీ ఎంపిడిఓ సదాశివ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మండలం నేలకోటలో

# ఉచిత మెగా వైద్య శిబిరం.

మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత భారీ వైద్య శిబిరం





ధర్మవరం, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** ధర్మవరం మండలంలోని నేలకోట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, బెంగళూరు వైట్‌ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో డిసెంబర్ 3వ తేదీ బుధవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఆయుష్ ఆరోగ్య మందిర్ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడనుంది. ఈ శిబిరంలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్లు%-%ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. తదితర విభాగాల్లో ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యక్షంగా సేవలందించనున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ., ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి., ఆర్.బి.ఎస్. వంటి అత్యవసర పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందించే విధంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. ఈ శిబిరం ద్వారా చికిత్స అవసరమైన వారికి డా. ఎన్టీఆర్ వైద్యసేవ, ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సదుపాయాలు కూడా కల్పించబడనున్నాయి. సాధారణ ప్రజలు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నిపుణుల వైద్య సేవలు పొందే అవకాశం ఈ శిబిరం ద్వారా లభించనుండటంతో, ధర్మవరం పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## పిజిఆర్ఎస్ సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే లక్ష్యం

అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రజా సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే లక్ష్యం. అర్జీలను సంతృప్త స్థాయిలో సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

(1) నల్లమాడ మండలం గోపిపల్లి కిచెందిన శ్రీ ఆర్. ప్రసాద్.. 20 సంవత్సరాలు నుంచి మామిడి చెట్లు సాగు చేసుకుంటున్నాను. పరిశీలించి విచారణ చేసి పట్టా మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. (2) పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామానికి చెందిన పి వెంకటేష్.. తాను సాగు చేసుకుంటున్న 3.46 ఎకరాల భూమి గ్రామంలో వేరే అతను తన భూమిగా చెబుతున్నాడని.. విచారణ చేసి న్యాయం చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 244 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## బాలసదనాల నిర్వాహకులకు

## రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా కలెక్టర్



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో... జిల్లాలో 3 ప్రభుత్వ సదనాలు మరియు 6 స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాలసదనాలు నిర్వహిస్తున్న సంస్థలకు జేసి ఎం మౌర్య భరద్వాజ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం ప్రతి బాలసదనంలో కనీస ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పిల్లలకు సంబంధించిన ఏ విధమైన సమాచారం అయినా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కి, బాలల సంక్షేమ శాఖకు క్రమం తప్పకుండా తెలియజేయాలని సూచించారు. బాలసదనాలలో నివసిస్తున్న పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు తలెత్తకుండా చూడడం నిర్వాహకుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసి ఎం. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఐసిడిఎస్ పిడి ప్రమీల, రీజినల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ప్రొఫెషన్ వెంకట ప్రసాద్,బిబాలల సంక్షేమ శాఖ డిపిఓ ఖలీల్ భాష, ప్రొటెక్షన్ అధికారిని నాగలక్ష్మి, బాలసదనాల నిర్వాహకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టు: "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు అరెస్ట్..

సీబీఐ, ఈడీ అధికారులమంటూ వృద్ధుడికి వల..

రూ.48 లక్షలు కాజేసిన కేటుగాళ్లు..

నిందితుల నుండి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు స్వాధీనం..

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్..




రాయచోటి, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 01 :**అన్నమయ్య జిల్లా, మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" ఫేక్ సీబీఐ/ఈడీ అధికారుల అవతారమెత్తి భారీ మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠా గుట్టును మదనపల్లి 1-టౌన్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

### బాధితుడు:

మదనపల్లికి చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్స్ రేపురి బెంజిమెన్ గారిని లక్ష్యంగా చేసుకున్న ఈ ముఠా భాదితునికి కాల్ చేసి మీ పాన్ కార్డ్ ను వాడుకొని అక్కౌంట్స్ ఓపెన్ చేశారు. డిల్లీ లో మీ పేరు మీద సీబీఐ/ఈడీ కేసు నమోదు చేసినది. మీ అకౌంటు యందు 48 లక్షలు డబ్బులు పడ్డాయి అంటూ రిసిప్ట్ పంపారు. వెంటనే 48 లక్షలు డబ్బులు రీఫండ్ చేయాలి అని చేయకపోతే మా వాళ్ళు మీ పక్కనే ఉన్నారు అరెస్ట్ చేసి డిల్లీకి తీసుకెళ్తారు అంటూ భయభ్రాంతులకు గురిచేసి ఆయనను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి 25.07.2025 వ తేదీన రూ.48 లక్షలు కాజేశారు.

### అరెస్ట్:

ఈ రోజు (సోమవారం) రాయచోటిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులను (పటాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్) పోలీసులు అరెస్ట్ చేశారు.

### స్వాధీనం చేసుకున్న వస్తువులు:

నిందితుల వద్ద నుండి రూ.32,00,000/- నగదు, 25 ఏటీఎం కార్డులు, 3 మొబైల్ ఫోన్లు, 4 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు.

### మోసం జరిగిన తీరు:

నిందితులు కాంబోడియా %-% కువైట్ కేంద్రంగా ఈ అంతర్జాతీయ రాకెట్‌ను నడిపిస్తున్నారు.

అమాయక ప్రజలకు వీడియో కాల్స్ చేసి, "మీ పేరుపై డ్రగ్స్ కేసులు, ఫేక్ ఎఫ్.ఐ.ఆర్ లు ఉన్నాయి" అని సీబీఐ/ఈడీ అధికారులమంటూ భయభ్రాంతులకు గురిచేస్తారు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో బాధితుల నుండి భారీ మొత్తంలో డబ్బును వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకుంటారు. డబ్బు పడిన వెంటనే ఏటీఎంల ద్వారా విత్‌డ్రా చేసి, సీడీఎం మెషీన్ల ద్వారా ఇతర ఖాతాలకు మళ్ళిస్తూ, వాట్సాప్ సాక్ష్యాలను వెంటనే చెరిపివేస్తారు.

### పోలీసుల చర్య:

సాంకేతిక నిఘా ఆధారంగా మదనపల్లి డిఎస్పీ యస్ మహేంద్ర గారి ఆధ్వర్యంలో, 1 వ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ లు, అన్సర్ బాషా, శివకుమార్, పోలీసు సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బంది హవాలా ద్వారా డబ్బులు ఎలా బదిలీ చేస్తున్నారో సదరు విషయాన్ని గుర్తించి చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



### ప్రజలకు జిల్లా ఎస్పీ హెచ్చరిక:

"డిజిటల్ అరెస్ట్" పేరుతో సైబర్ వల... ప్రజలారా అప్రమత్తం!

రిటైర్డ్ ఉద్యోగులే ప్రధాన లక్ష్యం – ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐ.పి.ఎస్ హెచ్చరిక..

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు "డిజిటల్ అరెస్ట్" అనే కొత్త తరహా మోసానికి పాల్పడుతున్నారని, ప్రజలు ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐ.పి.ఎస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ముఖ్యంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులను, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు.

ఈ మోసాల బారి నుండి ప్రజలను రక్షించడానికి ఎస్పీ ఈ క్రింది ముఖ్యమైన విషయాలను వెల్లడించారు:

నేరగాళ్ల మోసపూరిత విధానం ఇలా ఉంటుంది:

పోలీస్/సీబీఐ అవతారం: సైబర్ నేరగాళ్లు తాము పోలీస్, సీబీఐ, ఈడీ, లేదా నార్కోటిక్స్ అధికారులమని ఫోన్ చేస్తారు. వీడియో కాల్‌లో యూనిఫాం ధరించి, వెనుక పోలీస్ స్టేషన్ సెటప్ లాంటివి సృష్టించి నమ్మేలా చేస్తారు.

### భయపెట్టే మాటలు:

"మీ పేరు మీద వచ్చిన ఒక పార్శిల్‌లో డ్రగ్స్ ఉన్నాయి", "మీ ఆధార్ కార్డు నకిలీ పాస్‌పోర్ట్‌ల కోసం వాడబడింది", లేదా "మీ బ్యాంక్ ఖాతాలో హవాలా డబ్బు ఉంది" అని అబద్ధాలు చెప్పి తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తారు.

### డిజిటల్ అరెస్ట్:

విచారణ పేరుతో మిమ్మల్ని వీడియో కాల్‌లోనే ఉంచి, ఇంటి నుండి బయటకు వెళ్లకూడదని, ఎవరితోనూ మాట్లాడకూడదని "డిజిటల్ అరెస్ట్" చేశామని బెదిరిస్తారు.

### డబ్బు డిమాండ్:

కేసు నుండి బయటపడాలంటే వెరిఫికేషన్ కోసం డబ్బు ట్రాన్స్ఫర్ చేయాలని ఒత్తిడి చేస్తారు.

ప్రజలు గుర్తుంచుకోవాల్సిన ముఖ్య అంశాలు:

చట్టంలో 'డిజిటల్ అరెస్ట్' లేదు: భారతీయ చట్టాల ప్రకారం ఏ దర్యాప్తు సంస్థ (పోలీస్, సీబీఐ, ఈడీ) వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదు. డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా బూటకం.

### డబ్బు అడగరు:

ఏ ప్రభుత్వ విచారణ సంస్థ ఆన్‌లైన్‌లో డబ్బు ట్రాన్స్ఫర్ చేయమని, బ్యాంక్ వివరాలు ఇవ్వమని అడగదు.

వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచండి:

అపరిచితులు వీడియో కాల్స్ చేస్తే లిఫ్ట్ చేయకండి. మీ ఆధార్, ఓటీపీ, బ్యాంక్ పిన్ నంబర్లను ఎవరితోనూ పంచుకోవద్దు.

### ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులకు సూచన:

మీరు దాచుకున్న పదవీ విరమణ సొమ్ముపైనే నేరగాళ్ల కన్ను పడింది. మీకు వచ్చే ఇలాంటి బెదిరింపు ఫోన్ కాల్స్ పట్ల ఆందోళన చెందవద్దు. వారు మిమ్మల్ని ఎంత భయపెట్టినా, వెంటనే ఫోన్ కట్ చేయండి. మీరు మోసపోయినట్లు అనుమానం వస్తే, వెంటనే 1930 నంబర్ కి కాల్ చేయండి. లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి. దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. భయం వద్దు... బాధ్యతగా ఉందాం... సైబర్ నేరాలను అరికడదాం. అంటూ ఎస్పీ పేర్కొన్నారు.

### అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ

సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తున్న "డిజిటల్ అరెస్ట్" విధానంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక గోడ పత్రికలను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి, మదనపల్లి డీఎస్పీ ఎస్. మహేంద్ర, మదనపల్లి 1 వ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సీఐ మహమ్మద్ అలీ, ఎస్ఐ లు, అన్సర్ బాషా, శివకుమార్, పోలీసు సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమ్రోగిన అయ్యప్ప స్వామి నామస్మరణ

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మండల పూజ

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే




అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** అనంతపురం నగరంలోని హెచ్.ఎల్.సి కాలనీ సమీపంలో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయంలో సోమవారం సాయంత్రం మండల పూజ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త, గురుస్వామి లింగమయ్య స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. పూజ ప్రారంభం నుంచి చివరి వరకు ఎమ్మెల్యే అయ్యప్ప సేవలో గడిపారు. అయ్యప్ప స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆలయంలో మండల పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారన్నారు. అయ్యప్ప సేవలో పాల్గొనడం ఎంతో మానసిక ఆనందాన్నిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## వికలాంగుల హక్కుల చట్టం 2016 పై ప్రతి శాఖ అధికారి అవగాహన కలిగి ఉండాలి :-జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

వికలాంగుల హక్కుల చట్టం 2016 తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పుట్టపర్తి,కదిలించే వార్త డిసెంబర్ 01 : వికలాంగుల హక్కుల చట్టం 2016 పై ప్రతి శాఖ అధికారి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్,శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగుల హక్కులను రక్షించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా వారికి అర్థమయ్యేలా వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని తయారు చేయడంతో ఇది దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే జిల్లా అధికారులు అందరూ ఈ యొక్క చట్టాన్ని అమలు చేయాలని,అలాగే విభిన్న ప్రతిభా వంతులకు అనుకూలంగా ప్రతి కార్యాలయంలో రాంప్స్, లిఫ్ట్ ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ గారు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి జి. అర్చన, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో

## ఏర్పాటు చేసిన క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం




అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి, ఏ.ఆర్.టి. వైద్యాధికారి డాక్టర్ చరణ్, డెమో నాగరాజు, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, అనంత నెట్వర్క్ వీరాంజనేయులు, రామకృష్ణా రెడ్డి, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కిష్టప్ప, వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారితో కలసి అధికారులు సహపంక్తి భోజనం చేశారు.

# అవ్వ ,తాత కళ్ళల్లో ఆనందం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం :అమడగూరు మండలం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. వయో భారమైన వృద్ధులు ఆ కుటుంబానికి భారం కాకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అవ్వ ,తాత ,ఒంటరి మహిళలకు ఇంటి పెద్దకొడుకుగా,ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. మండలంలోనీ మహమ్మదాబాద్, కస్సముద్రం, ఆమడగూరు,చినగాని పల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించిన

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : అమడగూరు మండలం గుండువారిపల్లి పంచాయతీ సోలుకుంట్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి తల్లి సుభద్రమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం,**కదిలించే వార్త డిసెంబర్ 01 :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : అమడగూరు మండలంలోని చినగానిపల్లి పంచాయతీలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రైతులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు.

## అధికారులతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం,**కదిలించే వార్త డిసెంబర్ 01 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : అమడగూరు మండలం చినగానపల్లి పంచాయతీ సచివాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆయా పంచాయతీ అధికారులు మండల అధికారులతో కలిసి గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చినగానపల్లి పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు పలు సమస్యలను తీసుకు రాగా తక్షణం పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.

# తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి**కదిలించే వార్త డిసెంబర్ 01 :** తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైన పోలీసులు ప్రాణ రక్షణకు ఉదాహర ణ ఈ రోజు సాయంత్రం సుమారు 5:00 గంటలకు నాయుడుపేట వెంకటగిరి మార్గంలోని స్వర్ణముఖి నదిలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తూ (ప్రాథమిక సమాచారం ప్రకారం మద్యం ప్రభావంలో) నీటిలో పడిపోయిన ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నాయుడుపేట డీఎస్పీ , సీఐ , పోలీసు సిబ్బంది మరియు ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వేగంగా రక్షణ చర్యలు ప్రారంభించారు. ఫైర్ సిబ్బంది సహకారంతో లైఫ్ జాకెట్లు మరియు రక్షణ పరికరాలు ఉపయోగించి ఆ వ్యక్తిని సురక్షితంగా బయటకు తీశారు ప్రాథమిక విచారణలో వ్యక్తి మానసిక స్థిరత్వం కోల్పోయి ఉన్నాడని, తన పేరు కూడా చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిసింది. అనంతరం అతన్ని వెంటనే నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు జిల్లా ఎస్పీ శ్రీ ఏల్ సుబ్బరాయుడు, ఐపీఎస్. రక్షణ కార్యాచరణలో వేగంగా స్పందించిన నాయుడుపేట డీఎస్పీ శ్రీ చెంచు బాబు , సీఐ బాబీ,పోలీస్ సిబ్బందిని మరియు ఫైర్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సకాలంలో స్పందించే సిద్ధతలో ఉంటారని ఆయన పేర్కొన్నారు ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ నదులు, చెరువులు, కాలువల వంటి నీటి ప్రాంతాల్లో నిర్లక్ష్యంగా తిరగరాదని, ముఖ్యంగా మద్యం సేవించి అలాంటి ప్రదేశాలకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి అని సూచించారు అలాగే ప్రజలు ప్రమాదాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారమిస్తే ప్రమాదంలో ఉన్నవారిని రక్షించేందుకుఅవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం- 02 -డిసెంబర్ - 2025

## భవన నిర్మాణం కోసం
# రమేష్ నాయుడు 25 వేలు విరాళం



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 01 :** పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు కె. వెలమ వారి పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గవర్న. రమేష్ నాయుడు 25 వేల రూపాయలు విరాళం మొత్తానికి ఆయన కార్యాలయం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు వెల కట్టలేనివి అని అలాగే అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం) అమోఘం అని, విద్య, వైద్య, పర్యావరణ సంరక్షణ రంగాలలోనూ విశిష్ట సేవలు అందిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవలను విస్తృతికి భవన నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని అందుకు నావంతు బాధ్యత గా ఈ విరాళం అందజేస్తున్నాను అని భవిష్యత్ లో ఈ సంస్థ కి మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం లో భాగస్వాములు అయిన రమేష్ నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి బృందం రాజు, మాల్యాద్రి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 01 :** పులివెందుల పట్టణ పరిధిలో కొలువై ఉన్న శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి మండల పూజ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివ రుద్ర చేతుల మీదుగా ఉదయాస్తమాన పరమశివునికి, అయ్యప్పకు పంచామృత అభిషేకం సహస్రనామార్చన బిల్వార్చన భస్మాభిషేకం తదితర పూజ కైంకర్యాల అనంతరం పరమశివుడు అయ్యప్ప ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సోమవారం మిట్టమల్లేశ్వర స్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందని, వాటిలో భాగంగా అయ్యప్ప స్వామి మండల పూజలు పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో శివనామస్మరణతో మారుమోగాయి. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన అన్నదానం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లెర్నర్స్ డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలు
## బ్రేక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 01 :** పులివెందుల ఆర్టీవో కార్యాలయంలో సోమవారం బ్రేక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో లెర్నర్స్ డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలు నిర్వహించారు. వాటిలో భాగంగా ఎల్ఎల్ఆర్ 6 మంది డిఎల్ 6 మంది లైసెన్స్ కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోగా వారిని బ్రేక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అధ్యక్షతన టెస్టులు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెర్నర్స్ డ్రైవింగ్ లైసెన్స్ పరీక్ష అనేది ప్రాథమిక ట్రాఫిక్ నియమాలు, రహదారి సంకేతాలు మరియు డ్రైవర్ బాధ్యతలపై కంప్యూటర్ ఆధారిత బహుళ-ఎంపిక ప్రశ్నల పరీక్ష. ఇది ఆన్లైన్లో లేదా ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులవడానికి రహదారి చిహ్నాలు, చేతి సంకేతాలు, రహదారి నియమాలు మరియు వాహన నిబంధనలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచిస్తూ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయ సిబ్బంది డ్రైవింగ్ లైసెన్స్ అప్లికేషన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ అంతం మనందరి పంతం




పులివెందుల**కదిలించే వార్త డిసెంబర్ 01 :** ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పూల అంగళ్ళ కూడలి వరకు విద్యార్థులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తల చే నిర్వహించిన ర్యాలీ ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మోయిద్దీన్,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్,మెడికల్ ఆఫీసర్ శాంతకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐ వి అంతం మనందరి పంతం గా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి పరీక్ష చేయించుకోండి, సమాచారం తెలుసుకోండి, సురక్షితం గా ఉండండి అనే నినాదాలతో ఈ ర్యాలీ మహిళా డిగ్రీ కళాశాల నుండి శ్రీరామ థియేటర్, పాత బస్టాండ్ మీదుగా పూల అంగళ్ళ వరకు చేరుకుని అక్కడ మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో డి పి ఎం సుబ్బారెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సతీష్ కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సుమలత, సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి,నాగల నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి డి ఎస్ మేనేజర్ వల్లి,టెక్నీషియన్ నాగేష్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పోటీల్లో మెరిసిన రవితేజ
# కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు



పులివెందుల**కదిలించే వార్త డిసెంబర్ 01 :** గత నెల 29, 30 తేదీలలో బాల దినోత్సవం 3.0 సందర్భంగా కడపలోని సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షలలో పులివెందులకు చెందిన రవితేజ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో వేస్ట్ ఫ్రమ్ బెస్ట్ అనే అంశంపై ప్రాజెక్టు తయారీ పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భవ్య శ్రీ రెడ్డి విద్యార్థిని అత్యంత ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే రైమ్స్ అనే అంశంపై ఆంగ్లంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మూడో తరగతి చదువుతున్న హేమ వదన అనే విద్యార్థిని ప్రతిభ చూపి మూడవ స్థానంలో నిలిచింది. తెలుగులో వ్యాసరచన పోటీల్లో 8వ తరగతి చదువుతున్న ముస్కాన్ అనే విద్యార్థి ప్రతిభ చూపి మూడవ స్థానం, తెలుగులో డిక్టేషన్ పోటీ విభాగంలో 9వ తరగతి చదువుతున్న గంగా శ్రీనిధి విద్యార్థి ప్రతిభ చూపి కన్సిలైజ్ కన్సిలేషన్ ప్రైజ్ దక్కించుకుంది. ఈ మేరకు ప్రతిభ చూపిన ఆ విద్యార్థులు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఇందుకు ఆ పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడు రహమతుల్లా ఆ విద్యార్థులను అభినందించారు.

# తప్పు చేసిన వారిని శిక్షించకపోతే ఉద్యమాలు తప్పవు....

- ప్రిన్సిపల్. వార్డెన్ ను సస్పెండ్ చేయాలి...
- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్
- సస్పెండ్ చేయకపోతే ఆర్జెడి కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా
- తూతూ మంత్రంగా విచారణ జరిపిన డిప్యూటీ డీఈవో పై చర్యలు తీసుకోవాలి...



కడప**కదిలించే వార్త డిసెంబర్ 01 :** కాజీపేట మండలం ఏపీ మోడల్ స్కూల్ లో జరుగుతున్న అనేక అంశాలపై సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపల్. వార్డెన్. అధ్యాపకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు కడప నగరంలోని స్థానిక ఆర్జెడి కార్యాలయంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ ఖాజీపేట కడప జిల్లా నందు చదువుతున్న బాలికలకు హాస్టల్ లో వుంటూ అక్కడ చదువు కుంటున్న బాలికలకు చదువు చెప్పే టీచర్ ఒకరు లవ్ పేరు తో లవ్ లెటర్స్ రాస్తూ హాస్టల్ లో మైబైల్ తో రోజూ మాటాడుతు అసభ్య ము గా ప్రవర్తించడం తప్పు అన్నారు.ఆ పాఠశాల పై విచారణ చేసి విధులలో నిర్లక్ష్యం గా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని, సదరు టీచర్ పై పోక్సో కేసు నమోదు చేయాలని, హాస్టల్ వార్డెన్ ని విధుల నుండి తపించాలని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాము. బాలికల కు హాస్టల్ లో భద్రత కరువైనదని, హాస్టల్స్ లోకి మొబైల్ ఫోన్స్ ని ఎలా అనుమతిస్తారని మీకు తెలియాచేస్తున్నాం. స్కూల్స్ లో కనీసం బాలికల పిర్యాదు పెట్టె ఉందో లేదో కూడా తెలియడం లేదని విచారణ చేయాలాని కోరుచున్నాము. సదరు టీచర్ అమ్మాయిలకు రాత్రి పూట ఫోన్ లు చేసి మాటాడుతుంటే వార్డెన్ ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నారని వారి మీద వెంటనే కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ షాప్స్ టెక్నీషియన్ సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ పనిచేస్తుంది.

### కడప మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు



కడప**కదిలించే వార్త డిసెంబర్ 01 :** మొబైల్ షాప్స్ టెక్నీషియన్ సంక్షేమమే లక్ష్యంగా కడప మొబైల్స్, టెక్నీషియన్ అసోసియేషన్ పనిచేస్తుందని అసోసియేషన్ నాయకులు అన్నారు. కడప నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు కడప మొబైల్స్, టెక్నీషియన్ అసోసియేషన్ యొక్క మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సైబర్ క్రైమ్ సీఐ మధు మల్లేశ్వర రెడ్డి, మొబైల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ లు హాజరయ్యారు.కడప మొబైల్స్ అసోసియేషన్ సంబంధించి ఐడి కార్డులను గౌరవ అతిథులు చేతుల మీదుగా పంచడం జరిగింది.అనంతరం సైబర్ క్రైమ్ సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై మొబైల్ షాప్ యజమానులకు టెక్నీషియన్లకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడంపై కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్కు సంబంధించిన ఒక షాపుకు గాని టెక్నీషియన్ గాని సమస్యలు వచ్చినప్పుడు అసోసియేషన్ తప్పకుండా వారి పక్కన నిలబడుతుందని హామీ ఇచ్చారు.అసోసియేషన్ నిర్మాణం జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే భవిష్యత్తులో మొబైల్ షాప్ ఓనర్లకి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా, వారి సమస్యలను పరిష్కరించడానికి అసోసియేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే మొబైల్ షాప్ ఓనర్లకి టెక్నీషియన్లకి మొబైల్ అన్లాక్ చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెకండ్ హ్యాండ్ మొబైల్ కొనేటప్పుడు, అమ్మేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఫయాజ్ అహ్మద్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జమీల్, ఉపాధ్యక్షుడు రహమాన్, జనరల్ సెక్రటరీ చెప్పలి పుల్లయ్య, కోశాధికారి వాహబ్, సెక్రటరీ షఫీ ఉల్లా, ఎగ్జిక్యూట్ మెంబర్స్, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నగరంలోని అన్ని మొబైల్ షాప్ల నుంచి పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర రాయలసీమ అమరావతి లకు ఎంత ఖర్చు పెట్టినావు
# చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చెయ్యి

### రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి



కడప **కదిలించే వార్త డిసెంబర్ 01 :** ఉత్తరాంధ్ర రాయలసీమ అమరావతి లకు ఎంత ఖర్చు పెట్టినావో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు రాయలసీమ ప్రజల ఓట్లతో గెలిచి ఈరోజు రాయలసీమకే అన్యాయం చేస్తున్నారు. ఏ ఒక్క రాయలసీమ ఎమ్మెల్యే కానీ సీమ గురించి సీమ ప్రజల బాగోగుల గురించి ఒక్కరోజైనా అసెంబ్లీలో మాట్లాడారా? అని ప్రశ్నిస్తుంది రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ రాయలసీమ ప్రాంతం అభివృద్ధి జరిగింది అని రాయలసీమ ప్రాంతానికి ఇన్ని కోట్ల రూపాయలు డబ్బులు వెచ్చించాము అని ఒక శ్వేత పత్రాన్ని ప్రభుత్వం విడుదల చేయండి.అలాగే రాయలసీమ ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యేలుగా ఉంటూ భోగభాగ్యాలు అనుభవిస్తూ సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా రాజధానులలో నివసించుకుంటూ మీ ఆస్తిపాస్తులు అక్కడ అభివృద్ధి చేసుకుంటూ చుట్టపు చూపుగా వస్తూపోతూ ఉన్నారు. మీరు రాయలసీమలో అడుగు పెట్టడానికి మీకు అర్హతను కోల్పోతున్నారు ఇకముందు ఇలా జరిగితే ప్రజా పక్షాన రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ఊరుకుండే పరిస్థితి లేదు. అటు అధికారపక్ష ప్రజాప్రతినిధులు, ఇటు ప్రతిపక్ష ప్రజా నాయకులు ఒకరికొకరు పొడుస్తాం ఏడుస్తాం ఈ సర్కిల్ కి రా ఆ సర్కిల్కురా డిబేట్ లు పెట్టుకుందాం అని ప్రజలను మోసం చేస్తూ మీరు మీరు తిట్టుకున్నట్లు నటిస్తూ ప్రజలను మభ్యపెట్టి ప్రజా సొమ్మును దోపిడీ చేస్తూ రాయలసీమ ప్రజానీకాన్ని మరింత అడుగడుగునా మోసం చేస్తున్నారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ఇరుపక్షాల ప్రజా నాయకులు మీరు మీరు సవాళ్లు విసురుకోవడం కాదు అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి రాయలసీమ ప్రజాప్రతినిధుల పక్షాన రాయలసీమ అభివృద్ధి కోసం రాయలసీమ ప్రజానీకం బాబు కోసం మీ సవాళ్లు విసరండి మీ సత్తా ఏమిటో అక్కడ చూపించండి అంతేకానీ ప్రజలను నమ్మడానికి మీడియా ముందర ఓ ప్రజలారా ఓ ప్రజలారా అంటూ ఇరువురు మాటలు మాట్లాడుకోవడం కాదు నీలో చీము రక్తము ఉంటే రాయలసీమ కోసం రండి రోడ్లెక్కండి ధర్నాలు చేయండి ర్యాలీలు నిర్వహించండి ఏమీ చేయకుండా ఏమీ అడగకుండా రాయలసీమ అనే ఊసే లేకుండా చూడాలనుకుంటున్నారు అది మేము సహించం మా రక్తంలో సీమ పౌరుషం ప్రవహిస్తూనే ఉంది మీ ఆటలు సాగవు మీ ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహిస్తాం. సీమ ఉద్యమ జ్వాలలు, మంటలు కాకముందే, సీమ ప్రజల గుండెలు కాలకముందే ఆ గుండెల మంటల్ని చల్లార్చడానికి ప్రయత్నం చేయండి అంతేకానీ వేల కోట్ల, పరిశ్రమలను పెట్టుబడులను అనేక సంస్థలను తీసుకువచ్చి సీమ ప్రాంత బాధలను రూపుమాపల్సింది పోయి, వందల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలు సంస్థలు సీమప్రాంత వనరులు అన్నీ తీసుకెళ్లి కోస్తా అభివృద్ధికి పాటుపడుతున్నారు. మీకు సిగ్గు అనిపించడం లేదా ఇంకా రాజధానులు ఎన్నిసార్లు మారుస్తారు? పిచ్చి తుగ్ల కుల మాదిరి ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తుంటే రాయలసీమ ప్రజలు చూస్తూ ఊరుకోరు ఉత్తరాంధ్ర రాయలసీమ అమరావతి లకు ఎంత ఖర్చు పెట్టావో శ్వేత పత్రం విడుదల చేయని యెడల మీ భరతం పట్టే కాలం దగ్గరికి వచ్చింది ఖబర్దారన్నారు.

## కుట్రపూరితముగా మమ్ములను నమ్మించి
# మోసం చేసి కులం పేరుతో దూషించారు

### విచారించి న్యాయం చేయాలంటూ డీఎస్పీని ఆశ్రయించిన బాధితులు



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 01 :** పులివెందుల పట్టణ పరిధిలో స్థిరాస్తి అమ్మకానికి సంబంధించి కృష్ణమూర్తి నాయక్ మరియు నాగేశ్వరి అనే బాధితులను కుట్రపూరితంగా నమ్మించి మోసం చేసినటువంటి నిందితులనుండి న్యాయం చేయాలంటూ పులివెందుల డిఎస్పి మురళి నాయకులు బాధితులు వేడుకున్నారు. వివరాల్లోకెళ్తే పులివెందుల టౌన్ కు చెందిన పగడాల రాజశేఖర్ బీరం చంద్రశేఖర్ కుడుముల నరసింహారెడ్డి శివానంద స్వామి మరియు మల్లికార్జున్ రెడ్డి లు మెడికల్ కాలేజీ ఎదురుగా గల సర్వే నెంబర్లలో 111 మరియు 112 ఫ్లాట్ నెంబర్లను 14 లక్షల రూపాయల మొత్తానికి మూడు నెలల వ్యవధిలో రిజిస్ట్రేషన్ చేయిస్తామంటూ ఒకటి బై నాల్గవ వంతు మొత్తాన్ని అడ్వాన్సుగా తీసుకుని కాల వ్యవధి ముగిసినప్పటికీ కొనుగోలుదారుల మైనటువంటి మేము డబ్బు చెల్లిస్తాము రిజిస్ట్రేషన్ చేయమని కోరగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసి మమ్ములను నమ్మబలికి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసినటువంటి సంఘటనకు సంబంధించి భాగస్తులను ప్రశ్నించగా కాలవ్యవధి ముగిసినది అగ్రిమెంట్ అయిపోయినది అని బెదిరింపు ధోరణిలో మరియు కులం పేరుతో దూషించి ఎవరికి చెబుతారు చెప్పుకోమంటూ అసభ్య పదజాలంతో దుర్భాషలాడారని డబ్బును పోగొట్టుకుని కాలాన్ని వృధా చేసుకుని అనవసర మాటలను భరించాల్సి వస్తుందని దయచేసి డి.ఎస్.పి గారు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందించి అభ్యర్థించారు. ఇరుపక్షాల వారిని ప్రశ్నించినటువంటి డిఎస్పి మురళి నాయక్ భాగస్తులు మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది .

## కుట్టు మిషన్ సెంటర్ లో
# పనిచేసిన వారి సమస్యలు పరిష్కరించాలి

### సిఎంపీ, ఎంసీపీఐయు పార్టీ ల డిమాండ్



కడప**కదిలించే వార్త డిసెంబర్ 01 :**కుట్టు మిషన్ సెంటర్లో పనిచేస్తున్న ట్రైనింగ్ టీచర్ల మరియు శిక్షణ పొందిన స్టూడెంట్స్ సమస్యలు పరిష్కరించాలని సీఎం పి ఎం సిపిఐయు ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్దన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సిఎంపీ రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య ఎంసీపీ ఐయు పార్టీ జిల్లా నాయకుడు సిపి నాగేంద్ర కుమార్ లు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా కుట్టు మిషన్ సెంటర్ లో పనిచేస్తున్న ప్యాకర్స్ వారికి దాదాపుగా ఆరు నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటి సమస్య పరిష్కరించి శిక్షణ పొందిన వారికి మిషన్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రైనింగ్ టీచర్ లో జీతాలు లేక ఇబ్బంది పడతా ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్టుగా వ్యవహరిస్తూ ఉంది జీతాలు అని అడుగుతే ఇదిగో పడతాయి అదిగో పడతాయని దాదాపు ఆరు నెలలు దాటినా కానీ ఇప్పటివరకు పడడం లేదు తినడానికి తిండి లేక చాలా ఇబ్బందులు పడతా ఉన్నారు అధికారులను కలుస్తే ఇదిగో ఇప్పుడు పడతాయి ఉంటా ఉన్నారు. కూటమి ప్రభుత్వం శిక్షణ పేర్లతో ఇలా మోసం చేయడం ఏమాత్రం అన్యాయమని వెంటనే ట్రైనింగ్ టీచర్లకి జీతాలు వేయాలి అదే మాదిరిగానే శిక్షణ పొందిన వారికి వెంటనే మిషన్లు కూడా అందజేయాలి కూటమి ప్రభుత్వంనాయకులు ప్రభుత్వ అధికారులు మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తామని శిక్షణ సెంటర్లు పెట్టి శిక్షణ పొందిన ఆరు నెలల కాలం గడుస్తున్నా గాని ఇంతవరకు ఏ ఒక్కరిగానే మిషన్లు అందజేయకపోవడం చాలా దారుణమని ఇప్పటికైనా దయవుంచి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఇవ్వాలని కోరుతున్నాం లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ సెంటర్ ల టీచర్లు స్టూడెంట్స్ రమణమ్మ, మాధవి, లక్ష్మీదేవి, నాగజ్యోతి, అంకమ్మ, కృష్ణవేణి, నాగమణి, సుమలత, షేక్ నూర్జ తదితరులు పాల్గొన్నారు.

## రక్తం దానం చేయడం అంటే
# ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటమే

### మాజీ ఎమ్మెల్సీ టిడిపి నేత పుత్త నరసింహారెడ్డి



కడప **కదిలించే వార్త డిసెంబర్ 01 :** రక్తాన్ని దానం చేయడమంటే ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటమేనని, ఇంతకుమించిన దానం మరొకటి లేదని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కడప నగరంలోని పాత కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన 15వ రక్తదాన శిబిరాన్ని పుత్తా నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా ఎయిడ్స్ దినోత్సవం రోజున దాతల నుంచి రక్తం సేకరించి బ్లడ్ బ్యాంకులకు అందజేయడం అభినందనీయమన్నారు. సమాజంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గర్భిణీలు, తలసేమియా వ్యాధిగ్రస్తులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం ఎంతో అవసరమని చెప్పారు. అంతేకాకుండా మనకు తెలియని వారికి రక్తం ఇవ్వడం ద్వారా మనకు తెలియకుండానే మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. గత 15 సంవత్సరాలుగా రక్తదానశిబిరాల ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడిన ఘనత మన్నూరు అక్బర్‌కు దక్కగా, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. దూదేకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మన్నూరు అక్బర్ మాట్లాడుతూ కుతమతాలకు అతీతంగా సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతోనే ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. యేటా కొత్తగా రక్తదాతలను పరిచయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల హక్కుల పోరాట సమితి నాయకులు, పలువురు టీడీపీ నేతలు, నగర ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పోస్టర్ విడుదల చేసిన
# జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు




కడప **కదిలించే వార్త డిసెంబర్ 01 :** ఎయిడ్స్ పోస్టర్స్ విడుదల యువత క్షణిక సుఖం కోసం తమ జీవితాలను అంతం చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారుచేసిన ఎయిడ్స్ పోస్టర్స్ లను డి ఎం హెచ్ ఓ కార్యాలయం నందు డి ఎం హెచ్ ఓ డాక్టర్ నాగరాజు కొండా పాలకొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండ సుబ్బయ్యను విడుదల చేయడం జరిగినది. అనంతరం డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రజలలో ఆవాగా హన పెంపొందించేలా కార్యక్రమలు నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 01 :** తిరుపతిలోని జీవకోనలో ఇంచార్జీ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీజీబీసీ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, తిరుపతి శాసనసభ్యులు టిడిపి నాయకులు

# సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి...

## గోడపత్రిక ఆవిష్కరణ.



తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త డిసెంబర్ 01 :** 18వ అఖిలభారత మహాసభలు ఈనెల 30 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రగిరి పట్టణంలో మహసభలు గోడ పత్రిక ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయ చంద్ర మాట్లాడుతూ దేశ నల్ల మూలల నుండి కాకులు తీరిన కార్మిక యోధులు ఈ మహాసభకు విచ్చేస్తున్నారు. ఈ మహాసభకు దేశంలో ఉన్నటువంటి ప్రతినిధులు 2500 మంది పాల్గొంటున్నారు. లక్షల మందితో జనవరి 4వ తేదీ న విశాఖపట్నంలో పెద్ద బహిరంగ సభ జరుగుతున్నది. ఈ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది. ఈ మహాసభల్లో కార్మికులకు తీవ్ర నష్టం కలిగే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది దానికి వ్యతిరేకంగా పోరాటం రూపొందించడం జరుగుతుంది . అదేవిధంగా కార్మికులకు వేతనాలు పెంపుదలపై చర్చించడం జరుగుతుంది . కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఆందోళనలను చేయడం జరుగుతుంది. అసంఘటిత కార్మికుల సమస్యలపై సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం వర్తింపుచేయాలని ఇలా అనేక కార్మిక సమస్యలపై మహాసభలో తీర్మానం చేస్తున్నారు. కాబట్టి ఈ మహాసభల్లో ప్రజలు కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు చంద్రగిరి మండల కన్వీనర్ యుగంధర్ ప్రకాష్ రామ్మూర్తి పెంచలయ్య చిరంజీవి గురు రెడ్డి మల్లికార్జున నరసింహ మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు ఒకరివి విక్రయాలు మరికొందరివి

## చేతులు మారిన నాలుగు కోట్ల రూపాయల ఆస్తి కబ్జా




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 01 :** తిరుపతి జిల్లాలో భూకబ్జాలు రోజురోజుకు విస్తారంగా పెరిగిపోతున్నాయి. డబ్బు రాజకీయ పలుకుబడి కలిగినవారే భూకబ్జాలకు పాల్పడుతూ అమాయకులైన ప్రజల ఆస్తులను కాజేస్తున్నారు. ఇందులో భాగంగానే తిరుపతి శ్రీనివాసపురంలో శ్రీనివాస కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో ప్లాట్ నెంబర్ 61ని కొనుగోలు చేసామని అయితే ప్రస్తుతం అది ముగ్గురు చేతులు మారిందని కీర్తిశేషులు మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి దశాదు రామయ్య భార్య ఇందిరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. నా భర్త రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ ఉద్యోగిత తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిటివ్ ఇంజనీర్గా విధులు నిర్వహించారని ఆమె పేర్కొన్నారు 1976 వ సంవత్సరంలో తిరుపతి శ్రీనివాసపురంలో శ్రీనివాస కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో 61 నంబర్ గలిగిన ప్లాట్ ను కొనుగోలు చేశామని ఆమె తెలిపారు రామయ్య కాలం చేశారని అప్పటినుంచి ఇప్పటివరకు ఎవరికీ వికరించలేదని ఆమె స్పష్టం చేశారు. అయితే బట్టు జేసుదాసు కుమారుడు బట్ చంద్రపాల్ 1991 వ సంవత్సరంలో కడప రిజిస్ట్రేషన్ ఆఫీస్ నందు ఫేక్ బి పి ఏ అలాగే సంతకం ద్వారా మా ప్లాట్ ను బిపిఏ చేసుకోవడం జరిగిందని ఆమె ఆరోపించారు. చంద్రపాల్ నుంచి తిరుపతి వాస్తువులైన ఉప్పలపాటి జై కేంద్ర నాయుడు భార్య ఉప్పలపాటి సర్వేలకు 1991 వ సంవత్సరంలో విక్రయించినరని అలాగే సున్నలత 1993 వ సంవత్సరంలో చిత్తూరు పట్టణ భాష్యం బి సుధాకర్ రెడ్డి కుమారుడు వి హరీష్ కుమార్ కు వికరించినట్లు తెలిసిందని ప్రస్తుతం ప్లాటు విహరి కుమార్ ఆధ్వర్యంలో ఉండదని ఆమె తెలిపింది. ఇలా విలువైన ఆస్తి ముగ్గురు చేతులు మారి నట్లు ఆమె పేర్కొన్నారు. తాము ఉత్తిరీత్యా హైదరాబాదులో నివాసము ఉంటున్నామని గత ఐదు సంవత్సరాల క్రితం వచ్చి చూస్తే మా స్థలంలో ప్రహరీ గోడ నిర్మించుకొని ఉన్నారని విచారణ చేస్తే ఇలా పలువురి చేతులు మారినట్లు తెలిసిందని ఆమె వాపోయారు. తమ హాసిని తమకు అప్పగించాలని శ్రీనివాస కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అలాగే సంబంధిత అధికారులు ఆమె కోరారు జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలని ఆమె ప్రార్థించారు

# శ్రీరంగం శ్రీరంగనాథస్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

తిరుపతి ప్రతినిధి కదిలించే వార్త డిసెంబర్ 01 : తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్ కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శ్రీ పి.శివరామన్, ప్రధానార్చకులు శ్రీ సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్ కు అందజేశారు. కైశిక ఏకాదశిని పురస్కరించుకుని 2006వ సంవత్సరం నుంచి శ్రీరంగం ఆలయానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పిస్తోంది. ప్రాచీన శ్రీవైష్ణవాలయాలతో ఆధ్యాత్మిక సంబంధాలను కొనసాగించేందుకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీ నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను

# కడప జిల్లాలోనే ఉంచాలి

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి




కడప కదిలించే వార్త డిసెంబర్ 01 : ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని ఉంచాలని మండల నాయకులు సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు పోలేట్ బ్యూరో నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు శాస్త్రీయ పద్ధతులను గౌరవించి చారిత్ర నేపథ్యంలో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడపలోనే ఉంచాలని కోరారు. కడప జిల్లాలోని రెండు మండలాలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని విద్య వైద్యం ఉపాధి కావాల్సిన సౌకర్యాలని కడపలోని దొరుకుతాయని వారు తెలిపారు. కడప జిల్లా కావాల్సిన నీటినంతటిని సిద్ధవటం మండలం లింగంపల్లి నుంచే వస్తాయని సిద్ధవటం రాజుల నాటి కోట అప్పటి పరిపాలన ఒంటిమిట్ట రామాలయం మొదలైన చారిత్ర నేపథ్యంలో కడప జిల్లాలోని ముడిపడి ఉందని వారి తెలిపారు. ఇదంతా సమాచారం లోపం వలన జరిగిందని మేం భావిస్తున్నాము. త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడు ను రెవిన్యూ మంత్రి ని కలిసి ప్రజల సమస్యలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సింగల్ విండో ప్రెసిడెంటు దశరద రామానాయుడు, సయ్యద్ జహంగీర్ భాష, మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి తుర్ర ప్రతాప్ నాయుడు, పెద్ద ఎత్తున రెండు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాతీయ నిధులు తన్నుకుపోయిన జగన్ గద్ద

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

కూటమి రాకతోనే పంచాయతీలకు నిధులు

గ్రామాల్లో పరుగులు తీస్తున్న అభివృద్ధి

పెనుకొండలో 18 విలేజ్ క్లినిక్ లకు

రూ.10.50 కోట్లు మంజూరు

అర్హులకు త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్లు

సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : మంత్రి సవిత

సానిపల్లిలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత

రూ.38 లక్షలతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవం





రొద్దం/పెనుకొండ, కదిలించే వార్త డిసెంబర్ 01 : రొద్దం/పెనుకొండ : సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో పంచాయతీలకు ఎప్పటికప్పుడు నిధులందిస్తూ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ గద్ద పంచాయతీల నిధులు తన్నుకెళ్లిపోయిందని విమర్శించారు. పెనుకొండ నియోజక వర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 18 విలేజ్ క్లినిక్ లకు కూటమిప్రభుత్వం రూ.10.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ప్రతి నెలా ఒకటో తేదీన సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నారని తెలిపారు. రొద్దం మండలంలోని సానిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి మంత్రి సవిత పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.38 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీన రాష్ట్రంలో పెన్షన్ల పండుగ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో భాగంగా 63.26 లక్షల మందికి రూ. 2,738 కోట్లు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో 2.63 లక్షల మందికి రూ.115 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.18 కోట్లు పంపిణీ చేశామన్నారు. రొద్దం మండలంలో 7,325 మందికి రూ.3.50 కోట్లు, సానిపల్లిలో 346 మందికి రూ.15 లక్షలు అందజేశామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన అందజేసే ఈ పెన్షన్ల పండగ కార్యక్రమంలో స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు పాల్గొని లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పెన్షన్లు అందజేస్తుంటారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా అందజేసిన సందర్భాల్లేవన్నారు.

### త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్లు అందజేస్తాం

రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 8,190 మందికి స్పౌజ్ పెన్షన్లు అందజేశామని మంత్రి సవిత తెలిపారు. జిల్లాలో 435 మందికి, పెనుకొండ నియోజక వర్గంలో 56 మందికి స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. ఇంకా అర్హులున్నారని, వారందరికీ త్వరలో నూతన పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. పెన్షన్లతో పాటు ఇళ్లులేని పేదలకు సొంతిల్లు కట్టించి ఇస్తామని, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు.

### 18 విలేజ్ క్లినిక్ లకు రూ.10.50 కోట్లు మంజూరు

నియోజక వర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 18 విలేజ్ క్లినిక్ లకు కూటమి ప్రభుత్వం రూ.10.50 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి సవిత తెలిపారు. నల్లూరులో రూ.20 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మిస్తున్నామన్నారు. వాటితో పాటు రొద్దంలో రూ.8.50 కోట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత 73 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తొమ్మిది ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, 44 గోకులం షెడ్లు నిర్మించామన్నారు. నల్లూరు నుంచి కల్లుకుంట్ల కు రూ.4.50 కోట్ల వంతెన నిర్మించామన్నారు. కల్లుకుంట్ల నుంచి పెద్దగువ్వలపల్లి వరకూ 75 లక్షలతో సీసీ రోడ్డు, డీఆర్ కొట్టాలలో రూ.2.03 కోట్లతో వంతెన, రోడ్డు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.2.50 కోట్లతో రొద్దం-చిన్నగువ్వలపల్లి చేపట్టిన రోడ్డు పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు. ఆసుపత్రికి అదనపు గది నిర్మాణానికి రూ.50 లక్షలు వెచ్చిస్తున్నామన్నారు. దొడగడ్డలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నగర్ నుంచి మడకశిర వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద రొద్దం మండలంలో 86 మందికి రూ.కోటీ 10 లక్షలు అందజేశామన్నారు. సానిపల్లిలో ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చితీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### జగన్ గద్ద పంచాయతీ నిధులు తన్నుకెళ్లిపోయింది..

గత ప్రభుత్వం జగన్ గద్ద పంచాయతీ నిధులను తన్నుకెళ్లిపోయిందని మంత్రి సవిత విమర్శించారు. దీనివల్ల జగన్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. దీనివల్ల పంచాయతీల్లో అభివృద్ధి పనులు జోరందుకున్నాయన్నారు.

### ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, ఫ్రీ బస్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటుతో తమ బిడ్డలకు ఉపాధి లభిస్తోందని, వలస వెళ్లాల్సిన దుస్థితి తప్పిందని సానిపల్లి గ్రామస్తులు ఆనందం వెలిబుచ్చినట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, పీడి నరసయ్య కూటమి నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు కు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు




తిరుపతి ప్రతినిధికదిలించే వార్త డిసెంబర్ 01 : తిరుపతి: ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ విశిష్ట మైనస్ సేవలు అందించినందుకు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డును సొంతం చేసుకున్నదని ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు ఈ అవార్డును సోమవారం మహతి ఆడిటోరియం నందు జరిగిన అవార్డు కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అడ్మిన్లు జోష్వా రవి ప్రధానం చేసుకున్నారు. అవార్డును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, రుయా హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ రాధా చేతులు బిందుగా అందజేయడం జరిగింది. ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ విశిష్టమైన సేవలు అందించడంలో ప్రముఖంగా నిలిచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును సొంతం చేసుకోవడం జరిగింది. ప్రజలకు అత్యంత మెరుగైన రక్తదాన సేవలు అత్యవసరమైన వైద్యం కోసం నాణ్యమైన రక్త సరఫరా శుభ్రమైన వాతావరణం తక్కువ సమయంలో సేవలు అందించడం జరుగుతుందని వారు వివరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ ను ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అలాగే ట్రస్ట్ చేస్తున్న ప్రజారోగ్య సేవలను ప్రభుత్వం అంగీకారకంగా ప్రోత్సాహంగా నిలుస్తున్నదని వారి పేర్కొన్నారు. కృత్రిమంగా రక్తం దొరికే వస్తువు కాదని అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా గొప్పదన్నారు. ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయుచున్నారు. రక్తదానంపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేయాలని కోరారు.

# పశ్చిమ నియోజకవర్గ 92వ వార్డులో కొత్త పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు




92వ వార్డు పశ్చిమ నియోజకవర్గం,కదిలించే వార్త డిసెంబర్ 01 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన కొత్త పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు 92వ వార్డు గోపాలపట్నం ప్రాంతంలో లబ్ధిదారులకు పెన్షన్‌లను అందజేశారు. కార్యక్రమంలో 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ పాల్గొన్నారు. 92 వ వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, మూర్తి పట్నాయక్, కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్, పొన్నాడ వెంకటరమణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తిరుపతి ఐఐటీ కాలేజ్ 8 వ ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ కాన్ఫరెన్స్ 2025 లో పాల్గొన్న మంత్రి నారాయణ.



తిరుపతి కదిలించే వార్త డిసెంబర్ 01 : (ఏర్పేడు) ఐఐటీ కాలేజ్ లో సోమవారం ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ వారు నిర్వహించిన 8 వ సదస్సు 2025 లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ముఖ్య అతిధి గా పాల్గొన్న మంత్రికి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ, లీన్ కన్స్ట్రక్షన్ సభ్యులు, ప్రొఫెసర్లు ఘనస్వాగతం పలికారు. ఐఐటీ లోని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ను మంత్రి నారాయణ పరిశీలించగా, అయా విభాగాధిపతులు టెక్నాలజీ వినియోగంపై మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ లీన్ కన్స్ట్రక్షన్ వారు నిర్వహించిన సదస్సులో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నిర్మాణ రంగంలో వృధా, సమయాన్ని తగ్గించటంతో పాటు మనీ సేవింగ్ అంశాలపై లీన్ కన్స్ట్రక్షన్ బాగా పని చేస్తోందని తెలిపారు. లీన్ కన్స్ట్రక్షన్ పని విధానంతో నిర్మాణరంగ ప్రాజెక్టులు సకాలంలో, మంచి నాణ్యతతో పూర్తవుతాయని తెలిపారు. మునిసిపల్ మరియు పట్టణ అభివృద్ధిలో ఈ పని విధానం చాలా సందర్భోచితంగా ఉపకరిస్తుందని తెలిపారు. మున్సిపాల్టీల్లో జరుగుతున్న పనులకు లీన్ కన్స్ట్రక్షన్ సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. ఐ.ఎల్.సి.ఈ. ప్రయత్నాలను



అభినందిస్తున్నానని అన్నారు. మున్సిపాలిటీల్లో మొదటగా ఒక చోట పైలెట్ ప్రాజెక్ట్ చేపడతామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే సెమినార్ కు హాజరైన అందరూ పలు అంశాలపై చర్చించి ఉపయోగకరమైన ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు

# తిరుమల తరహాలో టిటిడి పరిధి లోని ఇతర ఆలయాలలో రుచికరంగా అన్నప్రసాదాలు పంపిణీ - టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్



తిరుమల కదిలించే వార్త డిసెంబర్ 01 : టిటిడి పరిధిలోని ఇతర ఆలయాలలో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచికరంగా, నాణ్యంగా అందించాలని టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలోని ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీకి సంబంధించి అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అన్నప్రసాదాల పంపిణి పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టిటిడి ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాలపై రోజు వారి నివేదికను తయారు చేయాలన్నారు. టిటిడిలో ఇంకనూ ఎవరైనా అన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్య కొరకు నివేదిక తయారు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రాక ఆలయాలకు, ఇతర ఆలయాలకు ఏపీ ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి, ఎంత మంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింక్ విధానాన్ని (ఎస్.ఓ.పి) రూపొందించి వచ్చే సమావేశానికి నివేదించాలని సూచించారు. పోటు వర్కర్ల పేర్ల స్థానంలో ముఖ్య పాచిక, పాచిక పేర్లను మార్చాలని టిటిడి బోర్డులో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటు వర్కర్ల పేర్లను మార్చే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. టిటిడిలోని అర్బన్ డెవలప్మెంట్ సెల్ ను పటిష్ట పర్చేందుకు వీలుగా తగిన సిబ్బంది తో కార్యాచరణ సిద్ధం చేయాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. శ్రీనివాస కల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా (క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ) ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కళ్యాణం సమాచారం అందడం వలన ఎక్కువ మంది పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందుతారని చెప్పారు అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీ వేంకటేశ్వర ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయం తో పాటు ఇకపై నిర్మించనున్న కల్యాణ కట్ట, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి, తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కే.వి మురళీకృష్ణ, ఎఫ్.ఏ.అండ్ సీఏవో శ్రీ ఓ బాలాజీ, సీఈ శ్రీ టి వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరంగం టి టి డి చైర్మన్



తిరుపతి కదిలించే వార్త డిసెంబర్ 01 : శ్రీరంగనాథస్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్ కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శ్రీ పి.శివరామన్, ప్రధానార్చకులు శ్రీ సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్ కు అందజేశారు. కైశిక ఏకాదశిని పురస్కరించుకుని 2006వ సంవత్సరం నుంచి శ్రీరంగం ఆలయానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పిస్తోంది. ప్రాచీన శ్రీవైష్ణవాలయాలతో



ఆధ్యాత్మిక సంబంధాలను కొనసాగించేందుకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీ నరేష్ కుమార్ పలువురు అధికారులు భక్తులు పాల్గొన్నారు

# ఈ నెల 9న ప్రపంచ వికలాంగుల దినోత్సవం

## రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్



కడప కదిలించే వార్త డిసెంబర్ 01 : వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 9వ తేదీ ప్రపంచ వికలాంగుల దినోత్సవం వైయస్సార్ ప్రెస్ క్లబ్ నందు జరుగునని వికలాంగుల హక్కుల పోరాటం సమితి అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమానికి కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి ఆహ్వానంతో పాటు చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ మీటింగ్ కు ఎమ్మెల్యే హాజరవుతారు. కావున జిల్లాలోని వికలాంగుల సోదరీ సోదరీమణులు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం .ఈ కార్యక్రమాలు దుప్పట్లు పంపిణీ ట్రై సైకిల్ వీల్ చైర్స్ అన్నదానము బస్సు పాసులు మొదలగు కార్యక్రమాలు జరుగును. కావున జిల్లాలోని వికలాంగుల అందరూ హాజరుకావాలనికోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ బి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు డి మాతయ్య, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, మైదుకూరుకు నియోజకవర్గ ఇన్చార్జి ఓబయ్య, ఎం ఎస్ పి నర్సింహులు తదిరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికలపై జరిగే హింసను

# ఆపడానికి నేను సైతం పోస్టర్లు ఆవిష్కరణ



అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త డిసెంబర్ 01 :** మహిళలపై హింస వ్యతిరేక అంతర్జాతీయ పక్షోత్సవాల నేపథ్యంలో మహిళలు, బాలికలపై జరిగే హింసను ఆపడానికి నేను సైతం అని సమాజంలోని అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేసి ఒక మంచి మార్పు కోసం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నేటి సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సెల్ఫీ బూత్, సైన్ బోర్డు ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. జేసి శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ మలోల, పిడి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి తదితర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘీభావంగా సెల్ఫీలు దిగి, సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై తమ సంతకాలు చేశారు.

## వికలాంగుల హక్కుల చట్టం -

# 2016 తెలుగు అనువాద పుస్తకం ఆవిష్కరణ



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులను రక్షించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా వారికి అర్థమయ్యేలా వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని తయారు చేయడంతో ఇది దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, ఆనంద్, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వికలాంగుల సంక్షేమ శాఖ సుపరింటెండెంట్ అనీల్, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జలంధర్ రెడ్డి, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రతాప్, అసోసియేషన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పీఎం ధనధాన్య కృషి

# యోజన అమలు పురోగతిపై సమగ్ర సమీక్ష

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్





పుట్టపర్తి,**కదిలించే వార్త డిసెంబర్ 01 :** పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధ్యక్షతన పీఎం ధనధాన్య కృషి యోజన అమలు పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ జేడీ వి. రామునాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, సిరికల్చర్ మరియు సంబంధిత అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ

ఇప్పటివరకు ప్రతి శాఖ సాధించిన టార్గెట్లు అచీవ్మెంట్స్ పై విభాగాల వారీగా సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. రైతులకు మార్కెట్ అనుసంధానం బలోపేతం చేయడానికి మార్కర్‌లు / మార్కెట్ పాయింట్లు ఎక్కడ ఏర్పాటు చేయగలమన్నది పై అధికారులు స్పష్టమైన ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. రైతులకు లాభదాయకమైన పంటల ప్రోత్సాహం, ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యూహాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అవకాశాలపై శాఖలు కలసి పనిచేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. రాబోయే మార్చి నెల వరకు అమలు చేయాల్సిన యాక్షన్ ప్లాన్ ను క్లియర్‌గా తయారు చేసి, పట్టుదలతో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండల స్థాయిలో కార్యక్రమ పురోగతిపై నియమితంగా మానిటరింగ్ చేసి, రైతులకు మైనారుగా ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని, కింద రైతులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడాలని ఆదేశించారు. సమీక్షలో పంటల స్థితి, సాగు విధానాల మెరుగుదల, రాబోయే సీజన్‌కు అనుగుణంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, మార్కెట్ డిమాండ్ ప్రకారం రైతులకు సూచనలు ఇవ్వడం వంటి అనేక అంశాలపై చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు కార్యక్రమాల పురోగతిని, సమస్యలను, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను కలెక్టర్ కి వివరించారు.

## జిల్లాలో పీఎం ధనధాన్య కృషి

# యోజన అమలు పురోగతిపై సమగ్ర సమీక్ష

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి, కదిలించే వార్త, డిసెంబరు 1: పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధ్యక్షతన పీఎం ధనధాన్య కృషి యోజన( అమలు పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ జేడీ వి. రామునాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, సిరికల్చర్ మరియు సంబంధిత అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ



ఇప్పటివరకు ప్రతి శాఖ సాధించిన టార్గెట్లుఅచీవ్మెంట్స్ పై విభాగాల వారీగా సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. రైతులకు మార్కెట్ అనుసంధానం బలోపేతం చేయడానికి మార్కర్‌లు / మార్కెట్ పాయింట్లు ఎక్కడ ఏర్పాటు చేయగలమన్నది పై అధికారులు స్పష్టమైన ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. రైతులకు లాభదాయకమైన పంటల ప్రోత్సాహం, ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యూహాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అవకాశాలపై శాఖలు కలసి పనిచేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. రాబోయే మార్చి నెల వరకు అమలు చేయాల్సిన యాక్షన్ ప్లాన్ ను క్లియర్‌గా తయారు చేసి, పట్టుదలతో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండల స్థాయిలో కార్యక్రమ పురోగతిపై నియమితంగా మానిటరింగ్ చేసి, రైతులకు మైనారుగా ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని, కింద రైతులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడాలని ఆదేశించారు. సమీక్షలో పంటల స్థితి, సాగు విధానాల మెరుగుదల, రాబోయే సీజన్‌కు అనుగుణంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, మార్కెట్ డిమాండ్ ప్రకారం రైతులకు సూచనలు ఇవ్వడం వంటి అనేక అంశాలపై చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు కార్యక్రమాల పురోగతిని, సమస్యలను, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను కలెక్టర్ కి వివరించారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా

# హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహార పంపిణీ



శ్రీ సత్యసాయి జిల్లా, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి భాధితులు పది మంది కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ జి.ఎం. సురేష్ గారి సహకారంతో ఈరోజు ప్రశాంతి గ్రామ్ ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ ఆవరణలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టారు. కుటుంబాలకు అందజేసిన న్యూట్రిషన్ కిట్లలో కంది పప్పు, బెల్లం, గోధుమపిండి, చక్కెర, ఆయిల్, ఉప్మా రవ్వ, రసం పొడి, సాంబార్ పొడి, షాంపూలు, సంతూర్ సోపులు, పేస్ట్, బట్టల సోపు వంటి నెలరోజులకు సరిపడే అవసరమైన పౌష్టికాహార సామగ్రి ఉన్నాయి. ఈ సేవా కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ దేవాంగం జగదీష్ గారు, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి. రమేష్, వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంజు శ్రీ మేడం మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రెడ్ క్రాస్ సభ్యులు దేవాంగం జగదీశ్వర్ గారు మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటూ మంచి ఆహార అలవాట్లతో జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలి. వైద్య సిబ్బంది సూచించిన ఔషధాలను సమయానికి తీసుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి" అని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు వాసవ్య మహిళా మండలి సిబ్బంది రెడ్ క్రాస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో

# అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతూకంలో ముందుకు తీసుకెళ్తున్నాం..

- : రాయలసీమ ప్రాజెక్టుల మీద, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మీద సీఎం దృష్టి పెట్టారు

- : గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్ళీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోతున్నాం..

- : రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

- : ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో సోమవారం "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా తిరిగి పెన్షన్లను పంపిణీ చేసి.. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం బూదిగవి గ్రామంలో ఆర్.ఎం.ఎస్.ఏ కింద 43.75 లక్షల రూపాయల అంచనాతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రారంభించారు. అనంతరం బూదిగవి గ్రామ ప్రాథమిక పాఠశాలను మంత్రి తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామంలో శివాలయం, సూర్యనారాయణ స్వామి దేవాలయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతూకంలో ముందుకు తీసుకుపోవడానికి పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రతిరోజు దినదిన గండంగా సాగుతున్న పరిస్థితుల్లో ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఒకవైపు అమరావతి, పోలవరంతోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టుల మీద, ఇక్కడ వెనుకబడిన ప్రాంతాలను, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మీద దృష్టి కేంద్రీకరించారన్నారు. సాధ్యమైనంత నిధులను సమీకరించుకుని అవసరమైన మేరకు కేంద్ర సహాయాన్ని తీసుకొని ఎంతోకాలంగా ఎదురుచూపులుతో మిగిలిపోయిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులలో ఒక గంపమన్ను తవ్వలేదని, ఒక మీటర్ కాలువను తీయలేదన్నారు. హంద్రీనీవా, గాలేరు- నగరి, కొట్టుకుపోయిన ప్రాజెక్టులు కావచ్చు, దెబ్బతిన్న శ్రీశైలం ప్రాజెక్టు రిపేర్లుగానీ చేయలేదని, గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్ళీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా వెడల్పును ఒక దశ పూర్తి చేసామని, ఇందులో రెండవ దశ లైనింగ్ అంతా పూర్తి చేయడం జరిగిందని, ఇంకా ఎక్కువ నీళ్లన్నీ ఏ రకంగా తీసుకురావాలనేది ఈ జిల్లా వాసిగా చూస్తున్నామన్నారు. ఇవన్నింటితో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, కోస్తాంధ్రలో ఉన్న డ్రైనేజీల మీద ఈ ప్రభుత్వం దృష్టి పెట్టబోతోందన్నారు. గత ఐదేళ్లు పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని, ఒక్కో విద్యార్థికి ఏడాదికి 90 వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని, ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవిప్రసాద్, డిఈ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 01 :** తిరుపతిలో డిసెంబర్ 1: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్ గారు పిలుపునిచ్చారు. హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహతి ఆడిటోరియం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుట్టబోయే శిశువులకు వ్యాధి సోకకుండా నెవిరిపిన్ సిరప్ వినియోగం అవసరమని సూచించారు. హెచ్ఐవి నిర్మూలనకు జిల్లా వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. 1988లో ఎయిడ్స్ మొదట గుర్తించబడినప్పటి నుంచి ప్రతి డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నినాదం "హెచ్ఐవి కోసం పరీక్షించుకోండి, హెచ్ఐవి సమాచారం తెలుసుకోండి %-% సురక్షితంగా ఉండండి" అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి బాధితులకు సంఘీభావం గా ర్యాలీ ను జండా ఊపి ప్రారంభించినారు ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆఫీసు నుండి మహతి ఆడిటోరియం వరకు జరిగినది . అనంతరం అవగాహన కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమంలో ఉత్తమ పని తీరును కనబరిచిన సిబ్బంది కి ,వైద్యులు, ఐసీటీసీ ఏఆర్టీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ .బాలకృష్ణ నాయక్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ,హెచ్ఐవి సంబంధిత పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లా లేప్రసి, ఎయిడ్స్ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్. శైలజ గారు మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు మరింత బలంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. రాధ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. రవి ప్రభు, దిశ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు మరియు నర్సింగ్ స్టూడెంట్స్ పాలొగ్నారు. సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా



ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్ గారు పిలుపునిచ్చారు. హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహతి ఆడిటోరియం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు పుట్టబోయే శిశువులకు వ్యాధి సోకకుండా నెవిరిపిన్ సిరప్ వినియోగం అవసరమని సూచించారు. హెచ్ఐవి నిర్మూలనకు జిల్లా వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. 1988లో ఎయిడ్స్ మొదట గుర్తించబడినప్పటి నుంచి ప్రతి డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నినాదం "హెచ్ఐవి కోసం పరీక్షించుకోండి, హెచ్ఐవి సమాచారం తెలుసుకోండి సురక్షితంగా ఉండండి" అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి బాధితులకు సంఘీభావం గా ర్యాలీ ను జండా ఊపి ప్రారంభించినారు ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆఫీసు నుండి మహతి ఆడిటోరియం వరకు జరిగినది . అనంతరం అవగాహన కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమంలో ఉత్తమ పని తీరును కనబరిచిన సిబ్బంది కి ,వైద్యులు, ఐసీటీసీ%-%ఏఆర్టీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ .బాలకృష్ణ నాయక్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ,హెచ్ఐవి సంబంధిత పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు జిల్లా లేప్రసి, ఎయిడ్స్ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్. శైలజ గారు మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు మరింత బలంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. రాధ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. రవి ప్రభు, దిశ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు మరియు నర్సింగ్ స్టూడెంట్స్ పాలొగ్నారు

# పండుగ వాతావరణంలో డిసెంబర్ 5న జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్స్%-%టీచర్ మీటింగ్

### జిల్లా స్థాయి ఏర్పాట్లపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 5న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముందస్తు ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో పుట్టపర్తి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో నుంచి పాల్గొని.. జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, సన్నాహక చర్యలపై వివరాలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 5న పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్%-%టీచర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థుల అభ్యాస ఫలితాలు, హాజరు, ప్రవర్తనపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుంది. అలాగే హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులతో పంచుకోవడం, కార్యకలాపాలు, కిట్‌లు, వనరులను తల్లిదండ్రులకు చూపడం జరుగుతుందన్నారు. మండల పరిషత్, , ప్రభుత్వ, తదితర పాఠశాలల్లో పూర్తి సిబ్బందితో సమావేశం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని, ప్రధానోపాధ్యాయుడు మొత్తం కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ గా ఉంటారని, పర్యవేక్షణకు బాధ్యత వహిస్తారని వివరించారు. అలాగే సన్నాహక చర్యలలో భాగంగా... విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ, %ఎవీ/వీజూ% స్థానిక నాయకులు, %వాపీజ% సభ్యులకు అధికారిక ఆహ్వానాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో రిసెప్షన్, క్రమశిక్షణ, రిఫ్రెష్‌మెంట్, డాక్యుమెంటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, శుభ్రపరిచే కమిటీల ఏర్పాటు, క్యాంపస్ క్లీనింగ్ కోసం మున్సిపల్/పంచాయతీతో సమన్వయంబీ ప్రవేశ ద్వారం వద్ద అలంకరణలు, రంగోలి, తోరణాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు చెప్పారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు శుభ్రంగా మధ్యాహ్న భోజనం వడ్డిస్తారని, తాగునీరు, సీటింగ్, సౌండ్ సిస్టమ్, మైక్, పవర్ బ్యాకప్ ముందుగానే పరిశీలించి ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి తరగతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి.. విద్యార్థి పురోగతి, హాజరు, ప్రవర్తన, అభ్యాస అంతరాలు వివరించడం జరుగుతుందని, హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పూర్తిగా అప్‌డేట్ చేసి తల్లిదండ్రులకు అందజేస్తామన్నారు. ఇంటి వద్ద చేయాల్సిన సాధన, పఠనం, %ఖీచీ% కార్యకలాపాలపై తల్లిదండ్రులకు సూచనలు తెలియజేయడం జరుగుతుందని.. మొత్తంగా కార్యక్రమం విజయవంతనికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 5న నిర్వహించే మెగా పేరెంట్ టీచర్ సమావేశం కు అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా పూర్తి చేసి విజయవంతం చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు.

# హెచ్ఐవి పై యువత అప్రమత్తంగా ఉండాలి

### హెచ్ఐవి అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్




పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 01 :** పుట్టపర్తి లో హెచ్ఐవి పై యువత అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం భారీ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మరియు పోలీసు సూపరిండెంట్ శ్రీ సతీష్ కుమార్ , పురపాలక చైర్మన్ ఓబులపతి సంయుక్తంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని సత్యమ్మ దేవాలయం నుంచి ప్రారంభమై ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మానవహారం మరియు ప్రతిజ్ఞతో ముగిసింది. ఈ ర్యాలీలో అధికారులు,అనధికారులు స్వచ్ఛంద సంస్థలు కాలేజీ విద్యార్థులు విద్యార్థులు పుర ప్రజలు దాదాపు 2వేల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... యువత హెచ్ఐవి మీద అప్రమత్తంగా ఉండాలని, హెచ్ఐవి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... హెచ్ఐవి కలిగిన వ్యక్తులని ఆదరించాలని మనలో ఒకరిగా చూడాలని తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం మాట్లాడుతూ... జిల్లాలో హెచ్ఐవి పై పాఠశాలలు, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించినందుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థాయి అవార్డు వచ్చిందని మొత్తం ఏడు రాష్ట్రస్థాయి అవార్డులు ఉమ్మడి అనంతపురం జిల్లాకు వచ్చాయని తెలియజేశారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హెచ్ఐవి తగ్గుముఖం పడుతోందని దీనికి వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం వల్ల ఇది సాధ్యమైందని తెలియజేశారు. ఈ ర్యాలీలో ఆర్డిఓ కుమారి సువర్ణ, మున్సిపల్ కమిషనర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్, జిల్లా సూపర్వైజర్ జి వి రమణ, మిస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ ఈవీ రమణ,జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిపిఎంఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్ సునీల్ కుమార్, డెమో రామలక్ష్మి,అనంత నెట్వర్క్ రామాంజనేయులు మరియు వారి సిబ్బంది, జన జాగృతి పెనుగొండ ఆంజనేయులు వారి సిబ్బంది, శక్తి మైత్రి మహిళా మహిళా మండలి నవీన్ కుమార్ మరియు వాళ్ళ సిబ్బంది, జన జాగృతి కదిరి సిబ్బంది, ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, లింక్ వర్కర్స్ వెంకట్ మరియు వారి సిబ్బంది, వి ఎం ఎం సిబ్బంది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మంగళకర విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు, సాంస్కృతి విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు, శ్రీ విజ్ఞాన్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బుక్కపట్నం విద్యార్థులు, పత్తి ఐటిఐ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, శ్రీ సత్య సాయి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, బీడుపల్లి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, చిన్నంపల్లి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఎన్ ఎన్ సి సి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు వైద్య సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు. ఈ ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి పై జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలకు ప్రశంస పత్రాలు, మెమొంటోలు అందజేశారు. దాతల సహాయంతో సేకరించిన పౌష్టికాహారాన్ని డిఎంహెచ్వో చేతుల మీదుగా చిన్నారులకు దాదాపు 30 మందికి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఐవి పై వివక్ష నివ రూపుమాపడానికి హెచ్ఐవి కలిగిన పిల్లలు పెద్దలతో జిల్లా అధికారులు సహపంక్తి భోజనము చేశారు. ఈ సహపంతి భోజన కార్యక్రమంలో డిఎంహెచ్వో,డిసిహెచ్ఎస్, జిల్లా ఎడిషన్ నియంత్రణ అధికారిని, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్లు అనంత నెట్వర్క్ రామాంజనేయులు మరియు ఇతర వచ్చిన సంస్థలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710